TIMES OF VARTHA (01-01-2025)MAD_times of varha main (13-2).qxd 1/1/2025 7:52 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ బుధవారం, 01 - జనవరి - 2025 సంపుటి : 16 సంచిక : 148 పేజీలు 08 వెల : 6/-




## జనవరి 4న మంత్రివర్గం భేటీ

- రైతు భరోసా, రేషన్‌కార్డులపై చర్చ
- సంక్షేమ, అభివృద్ధి పథకాల నిధుల సమీకరణపై కసరత్తు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జనవరి 4న సాయంత్రం 4గంటలకు సచివాలయంలో జరగనుంది. కొత్త సంవత్సరంలో జరిగే ఈ భేటీలో పలు అంశాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిణామాలు, భూమిలేని పేదలకు నగదు, కొత్త రేషన్ కార్డులు, టూరిజం పాలసీపై చర్చించే అవకాశముంది. సంక్రాంతి తర్వాత రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ చేస్తామని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న పీఎం కిసాన్, ప్రధాన మంత్రి బీమా యోజన పథకంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇన్‌కం ట్యాక్స్ చెల్లించే వారు, ఉద్యోగులను దీని నుంచి మినహాయింపు ఇచ్చిన విషయం తెలిసిందే. రైతు భరోసాకు ఇదే విధానాన్ని అమలు చేయాలని భావిస్తున్న ప్పటికి పలువురు మంత్రులు అభ్యంతరం తెలిపినట్లు సమా చారం. ఈ నేపథ్యంలో రైతు భరోసాపై తీసుకునే నిర్ణయం కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. కొత్త రేషన్ కార్డులకు ఆదాయ పరిమితి, దరఖాస్తుల స్వీకరణపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం లబ్దిదారులకు సబ్సిడీ రేట్లతో ఇసుక, సిమెంట్,

మిగతా 6లో..

# కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దు

## తీర్పు వచ్చే దాకా ఆగండి.. రోజంతా సుదీర్ఘ వాదనలు

- మధ్యంతర ఉత్తర్వులను పొడిగించిన న్యాయమూర్తి
- ఫార్ములా ఈ రేసింగ్ కేసుపై తీర్పు రిజర్వు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఫార్ములా ఈ-రేస్ అక్రమాలపై ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టేయాలంటూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) వేసిన పిటిషన్‌పై తీర్పును హైకోర్టు రిజర్వు చేసింది. మంగళవారం హైకోర్టులో ఇరుపక్షాల వాదనలు సుదీ ర్ఘంగా జరిగాయి. అనంతరం తీర్పును తరువాత వెలువరి స్తామని న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్ ప్రకటించారు. తీర్పు వెలువడే వరకు పిటిషనర్ కేటీఆర్‌ను అరెస్టు చేయరాదని ఏసీబీని ఆదేశిం చారు. ఈ మేరకు గతంలో వెలువడిన మధ్యం తర ఉత్తర్వులను పొడిగిస్తున్నట్లు ప్రకటించారు. ఏసీబీ దర్యాప్తును కొనసాగించుకో వచ్చన్నారు. ఆ దర్యాప్తునకు కేటీఆర్ సహకరించాలనీ, అతని వద్ద ఉన్న పత్రాలను ఏసీబీకి అందజేయాలని కోర్టు ఆదేశించింది.

### వ్యక్తిగత, రాజకీయ కక్షసాధింపు-దవే

పిటిషనర్ కేటీఆర్ తరపును సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ దవే వాదిస్తూ కేటీఆర్‌పై కేసు నమోదు చేయడం రాజకీయ విభేదాలతో కూడిన వ్యక్తిగత కక్షసాధింపు చర్యగా అభివర్ణించారు. కేటీఆర్‌పై కేసు నమోదు చేయడానికి కారణాలు లేవన్నారు. డిసెంబర్ 18న ఫిర్యాదు చేస్తే ప్రాథమిక విచారణ చేయకుండానే వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేశారనీ, పిటిషనర్ ఆర్థిక ప్రయోజనం పొందినట్టు ఆరోపణలు లేవని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఫార్ములా రేస్ నిమిత్తం ప్రభుత్వం, ఫార్ములా ఈ ఆపరేషన్స్ (ఎఫ్ఈఓ), ఏస్ నెక్స్‌జెన్ ప్రైవేట్ లిమిటెడ్ మధ్య ఒప్పందం కుదిరిందనీ, అందులో పదో సీజన్‌కు ప్రమోటర్ వెళ్లిపోవడంతో ప్రభుత్వమే చెల్లింపులు జరిపి రేస్ నిర్వహణకు ఆమోదం తెలిపిందని అన్నారు. 2023కు చెందిన బకాయిలను చెల్లించిందని తెలిపారు. కొత్త ఒప్పందాన్ని ప్రభుత్వం అమలు చేయకపోవడంతో ప్రస్తుతం అంతర్జాతీయ స్థాయిలో అర్బిట్రేషన్‌ను ఎదుర్కోవాల్సి వస్తోందన్నారు. ఇప్పటికే ఉన్న ఒప్పందాన్ని అమలు చేయడానికి ఎన్నికల ప్రవర్తనా నియమావళి వర్తించదనీ, ఒకవేళ ఉల్లంఘించినట్లయితే ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాల్సి ఉందని వాదించారు. ఎన్నికల సంఘం స్పందించక పోయినా ప్రభుత్వం కక్షసాధింపు చర్యల్లో భాగంగా కేసు నమోదు చేసిందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఎన్నికల సంఘం ప్రొసీజర్ అమలు చేయలేదన్న ఆరోపణ మీద 14 నెలల తరువాత కేసు నమోదు చేయడం లలిత కుమారి, చరణ్‌సింగ్ కేసుల్లో

మిగతా 6లో..

## శుభాకాంక్షలు




పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు "టైమ్స్ ఆఫ్ వార్త" నూతన సంవత్సర శుభాకాంక్షలు

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు ఇక కొత్త హంగులు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కార్పొరేట్ స్థాయిలో సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులకు శాశ్వత భవనాలు నిర్మిస్తామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పా రు. దశల వారీగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్ వ్యవస్థీకరణ చేపడతామన్నారు. మంగళవా రం హై దరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఖమ్మం

మిగతా 6లో..

## చిత్ర పరిశ్రమను వివాదాల్లోకి లాగొద్దు



కేటీఆర్ వ్యాఖ్యలు బాధాకరం: ఎఫ్‌డీసీ చైర్మెన్ దిల్ రాజు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

చిత్ర పరిశ్రమను రాజ కీయ వివాదాల్లోకి లాగొద్దని తెలంగాణ ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ (ఎఫ్‌డీసీ) చైర్మెన్ దిల్ రాజు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో జరిగిన తెలుగు చిత్ర పరిశ్రమ సమావేశంపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంగళవారం ఆయన ఎక్స్‌లో స్పందించారు. రాజకీయాలతో సంబంధం లేని తమపై చేసిన వ్యాఖ్యలు బాధాకరమని అన్నారు, "సీఎంతో జరిగిన సమావేశం ఒకరిద్దరితో కాకుండా అందరికీ తెలిసే జరిగింది. తెలుగు చిత్రపరిశ్రమ బాగోగుల గురించి అత్యంత స్నేహపూర్వకంగా, ఎలాంటి దాపరికాలు లేకుండా జరిగిన సమావేశం పట్ల పరిశ్రమ చాలా సంతృప్తిగా ఉంది. తెలంగాణ అభివృద్ధి పయనంలో చిత్రపరిశ్రమ భాగస్వామ్యాన్ని గుర్తించి.. రాష్ట్రాభివృద్ధికి, సామా జిక సంక్షేమానికి, మా బాధ్యతగా తగిన సహకారం అందజేయాలని సీఎం కోరారు. హైదరాబాద్‌ను గ్లోబల్ ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా తీర్చిదిద్దాలనే సీఎం బలమైన సంకల్పాన్ని చిత్రపరిశ్రమ ప్రతినిధులుగా మేమందరం స్వాగతించాం. అనవసర వివాదాల్లోకి పరిశ్రమను లాగి లేనిపోని రాజకీయాలను ఆపాదించొద్దని మా మనవి. రాజకీయ దాడి, ప్రతి దాడులకు దయచేసి పరిశ్రమను వాడుకోవద్దని అందరినీ కోరుతున్నాం. లక్ష లాది మందికి జీవనోపాధి కల్పిస్తోన్న పరిశ్రమకు అన్ని ప్రభుత్వాల సహకారం, ప్రజలందరి ప్రోత్సాహం ఎప్పటికీ ఉంటుందని ఆశిస్తున్నాం" అని దిల్ రాజు పేర్కొన్నారు.

# న్యూ ఇయర్ జోష్

- ఫామ్‌హౌస్‌లు, రిసార్ట్స్, దాబాలు, హోటళ్లు ఫుల్
- సోషల్ మీడియాలో గ్రీటింగ్స్, పలకరింపులు
- కిక్కిరిసిన మద్యం, మటన్, చికెన్ దుకాణాలు
- టార్గెట్‌కు మించి విక్రయాలు
- వైన్స్‌లకు రాత్రి 12 గంటలు, బార్లకు 1 గంట వరకు అనుమతి




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఎటు చూసినా న్యూ ఇయర్ జోష్ చిన్నా పెద్దా తేడా లేదు. నూతన సంవత్సరం సందర్భంగా సందడే సందడి. గడిచిన ఏడాది చేదు అనుభవాలు.. తీపి జ్ఞాపకాలు మిగిల్చింది. రాబోయే కొత్త సంవత్సరమంతా మంచే జరగాలని ఆశిస్తూ న్యూ ఇయర్ విషెస్ చెప్పుకోవడం ఆనవాయితీగా వస్తుంది. 2024కు వీడ్కోలు చెప్పి 2025 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ అర్ధరాత్రి కేరింతలు కొడుతూ సందడి చేస్తారు. కేక్‌లు కట్ చేస్తూ ఒకరినొకరు విషెస్ చెప్పుకుంటారు. మరో పక్క డిసెంబర్ 31 సందర్భంగా మద్యం, మాంసం ప్రియుల తాకిడి ఎక్కువవడంతో మద్యం, మటన్, చికెన్ దుకాణాలు కిక్కిరిసిపోయాయి. జనం ఎగబడటంతో వ్యాపారులు ఇదే అదనుగా అధిక ధరలకు విక్రయాలు సాగించారు. న్యూ ఇయర్ పేర బేకరీ, హోటళ్లు, దాబాలు, రెస్టారెంట్లలో అధిక ధరలు వసూలు చేశారు. కొత్త సంవత్సరం జోష్‌లో తప్పతాగి యూత్ రోడ్లపై చక్కర్లు కొట్టి ప్రమాదాలకు గురయ్యే అవకాశమున్నందున పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు పెంచారు. న్యూ ఇయర్‌కు ఒకటి రెండు రోజుల నుంచే వేడుకలతో యువతలో జోష్ కనిపిస్తోంది. ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి హైదరాబాద్ శివారు ప్రాంతాల్లోని హోటళ్లు, దాబాలు, రిసార్ట్స్‌లకు వెళ్లి ఎంజాయి చేస్తూ వేడుకలు జరుపుకుంటున్నారు. యూత్ సెల్‌ఫోన్స్‌లో చాటింగ్, పోస్టుల ద్వారా విషెస్ చెప్పుకున్నారు. రాత్రి 12 అవగానే కేరింతలు కొడుతూ నూతన సంవత్సరానికి స్వాగతం తెలిపారు. హ్యాపీ న్యూ ఇయర్ అంటూ గంతులేశారు. బైక్ రైడింగ్ చేస్తూ గోలగోల చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పల్లెలు పట్టణమనే తేడా లేకుండా సందడి సందడిగా కనిపించింది. ఇంట్లో కేక్‌లు కట్ చేసి కుటుంబ సభ్యులు ఒకరినొకరు విషెస్ చెప్పుకున్నారు. పట్టణాల్లో కాలనీలు, అపార్ట్‌మెంట్స్, వీధుల్లో సందడి చేశారు. అర్ధరాత్రి 12 కాగానే ఒక్కసారిగా లైట్స్ ఆఫ్ చేసి న్యూ ఇయర్‌కు వెల్‌కమ్ చెప్పారు.

### ఫామ్‌హౌస్‌లు, దాబాలు ఫుల్

న్యూ ఇయర్ వేడులతో ఫామ్‌హౌస్‌లు, రిసార్ట్స్, దాబాలు, హోటళ్లు ఫులయ్యాయి. వారం నుంచే కొత్త సంవత్సర వేడుల కోసం బుక్ చేసుకున్నారు. డిసెంబర్ 31 రాత్రి కేక్ కట్ చేయడం, మద్యం సేవించడం, భోజనాలకు ఏర్పాట్లు చేశారు. అదే విధంగా కూల్ డ్రింగ్స్ అమ్మకాల కోసం డిస్కౌంట్ సేల్స్ పెట్టారు. కేక్‌లు, ఐస్ క్రీమ్ అమ్మకాలు కూడా జోరుగా సాగాయి. బేకరీలు, స్వీట్ హౌస్‌లతో పాటు ప్రత్యేకంగా కౌంటర్లు పెట్టి కూల్‌డ్రింక్స్, కేక్స్, ఐస్‌క్రీమ్స్ విక్రయించారు. పిల్లలు, పెద్దలు ఎగబడి కొనుగోళ్లు చేశారు.

### రాత్రి 1 వరకు మద్యం అమ్మకాలు

న్యూ ఇయర్ అంటేనే దావత్‌లు, ఎంజాయ్ చేయడమనే భావన ఉంది. మద్యం, మాంసం ప్రియుల రద్దీతో మంగళవారం సాయంత్రం నుంచే మద్యం షాపులు కిక్కిరిసిపోయాయి. మద్యం ప్రియులు తమకు నచ్చిన బ్రాండ్ల కోసం ఎగబడ్డారు. ముఖ్యంగా యూత్ బీర్ల కోసం ఎగబడటంతో వైన్స్, బెల్ట్‌షాపుల్లో అధిక ధరలకు విక్రయించారు. డిసెంబర్ 31న మద్యం అమ్మకాలు అధికంగా సాగేందుకు వీలుగా వైన్స్‌లకు రాత్రి 12 గంటల వరకు, బార్లకు రాత్రి 1 గంట వరకు ప్రభుత్వం అనుమతులిచ్చింది. దాంతో మద్యం కోసం తెల్లవార్లూ బారులు తీరారు.

మిగతా 6లో..





## గొర్రెపాటి మాధవరావుకు నివాళులర్పించిన తెలంగాణ యూనివర్సిటీ విద్యార్థులు




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రముఖ న్యాయవాది, మాజీ పిడిఎస్యూ నాయకుడు గొర్రె పాటి మాధవరావు ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే.ఈ సందర్భంగా తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఓల్డ్ బాయ్స్ హాస్టల్లో పిడిఎస్ యూ ఆధ్వర్యంలో నివాళులర్పించారు.ఈ సందర్భంగా యూనివర్సిటీ పి.డి.ఎస్.యూ నాయకుడు అక్షయ్ మాట్లాడుతూ తెలంగాణ విశ్వవిద్యాలయానికి గొర్రెపాటి మాధవ రావుకు అవినాభావ సంబంధం ఉందని అన్నారు.విద్యార్థులకు పాఠాలు బోధించాడని, ప్రభుత్వాలు తీసుకొస్తున్న నూతన చట్టాలపై అవగాహన కోసం యూనివర్సిటీ విద్యార్థులకు సెమినార్స్ నిర్వహించారని, పి.డి.ఎస్.యూ కార్యకర్తలకు ప్రతి సమస్యను లోతుగా ప్రోగ్రెసివ్ ఐడియాలాజీతో చూసి పోరాటం చేయాలని నేర్పించారని, మాధవ రావు సార్ మృతి పి డి ఎస్ యూ విద్యార్థి సంఘానికి తీరని లోటని అన్నారు. ఆయన స్ఫూర్తితో అసమానతలు లేని సమాజం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్య క్రమంలో పి.డి.ఎస్.యూ రాకేష్, నేష్, నితిన్, బిమేశ్, తిరుపతి, ఆకాశ్, దినేష్ పాల్గొన్నారు.

## పి ఆర్ టి యు చింతకాని మండల క్యాలెండర్ల ఆవిష్కరణ.




టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో పి ఆర్ టి యు 2025 క్యాలెండర్ను తహశీల్దార్ అనంతరాజు ఆవిష్కరించారు. నూతన సంవత్సరంలో విద్యార్థులకుమంచి విద్యాబుద్ధులు నేర్పి, ఉపాధ్యాయులు విద్యాభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పుట్లూరి వెంకటేశ్వర రెడ్డి,డి టీ వీరభద్ర నాయక్, ఆర్ ఐ కృష్ణ, సర్వేయర్ నవీన్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యన్.విజయభాస్కర్, బి.ప్రభాకర్ రెడ్డి మరియు పి ఆర్ టి యు సీనియర్ కార్యకర్తలు సీతారామరెడ్డి, కృష్ణారావు, సాదత్ అలీ, సురేష్ కుమార్, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ బలోపేతానికి కృషి చేస్తా

**టిఆర్ఎ జిల్లా అధ్యక్షులు**

**బత్తుల శ్రీనివాస్ యాదవ్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త



మహబూబాబాద్ టౌన్ తెలంగాణ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ఏజెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారానికై సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలంగాణ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ యాదవ్ అన్నారు.వ ంగళవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆ సంఘ సర్వసభ సమావేశంలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రియల్ ఎస్టేట్ రంగాన్ని గుర్తిస్తూ వ్యాపారస్తులకు ఏజెంట్లకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రియల్ ఎస్టేట్ రంగాన్ని కార్పొరేషన్ ఏర్పాటు చేసి రియల్ ఎస్టేట్ సంఘంలో పనిచేస్తున్న పేద అసోసియేట్లకు ఆరోగ్య కార్డులు అందజేయాలని వారు కోరారు 20 శాతం యువత ఉపాధి పొందుతున్న రియల్ ఎస్టేట్ రంగాన్ని ప్రభుత్వం కాపాడుకోవాలని వారన్నారు. ఈ సందర్భంగా సంఘంలో ఉన్న సమస్యలపై చర్చించి వాటి పరిష్కారానికి సభ్యులందరూ సహకరించాలన్నారు.త్వరలోనే నూతన క్యాలెండర్ ఆవిష్కరణ వారు తెలిపారు. ఎలాంటి సమస్య ఉన్న సంఘం దృష్టికి తీసుకురావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎ ప్రచార కార్యదర్శి గొర్రె సూర్య కిరణ్,కార్యదర్శి దేశగాని కృష్ణ, కోశాధికారి దాచేపల్లి సుధాకర్, మార్కెటింగ్ మేనేజర్ నాజర్, అమడ గని రఘుయాదవ్, రాజారాం, జాకీర్, గోన శ్యామ్, జంగిలిరాము, భీష్మ, కనకయ్య, ఉమా, గణేష్ పాల్గొన్నారు.

## వసంత లక్ష్మి గిన్నిస్ రికార్డు ఇందూర్ కే గర్వకారణం

**నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులో స్థానం దక్కించుకున్న యోగ శిక్షకురాలు వసంత లక్ష్మి ఇందూరుకే గర్వకారణం అని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతు వసంత లక్ష్మీ గతంలో నోబుల్ వరల్డ్ రికార్డు, ఇండియా బుక్ ఆఫ్ రికార్డు సాధించి మొక్క ఓని దీక్షతో గిన్నిస్ బుక్ రికార్డ్ లక్ష్యంగా సమాకోనాసనంలో గత రికార్డ్ ను అధిగమించి ఏకధాటిగా 3 గంటల 48 నిముషాలు ఆసనం వేసి కొత్త రికార్డు సృష్టించి గిన్నిస్ బుక్ రికార్డులో స్థానం దక్కించుకోవడం ఇందూర్ బిడ్డగా అందరికి గర్వకారణం అన్నారు. ఇందూర్ జిల్లా అంటేనే యోగ, క్రీడాలు, సంస్కృతి కళలకు పెట్టిన పేరని అన్నారు. నేటి యువతరం విద్యతో పాటు మానసిక, శారీరక ఉల్లాసం కోసం యోగ, క్రీడలు వంటి వాటిపై దృష్టి పెట్టాలని సూచించారు. వసంత లక్ష్మీని గిన్నిస్ బుక్ రికార్డులో నెలబెట్టిన యోగ గురువు రాంచందర్ ను ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సుభాష్, రవలి, సుమలత, శివరాజ్, హేమదర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న మొబైల్ యాప్ సర్వేను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మంగళవారం పరిశీలించారు. మోపాల్ మండల కేంద్రంతో పాటు కులాస్ పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజాపాలన సందర్భంగా దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సర్వేయర్లు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. కలెక్టర్ స్వయంగా దరఖాస్తుదారుల ఇళ్లను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సొంత స్థలం కలిగి ఉన్నారా, ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇంటి యజమాని ఎవరు, పాత పెంకుటింట్లో ఉంటున్నారా లేక పక్కా గృహమా, నివేశన స్థలానికి సంబంధించి ఏమైనా ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయా..? తదితర అంశాలను పరిశీలిస్తూ మొబైల్ యాప్ లో వివరాలు నమోదు చేయించారు. ఇప్పటివరకు ఎంత మంది దరఖాస్తుదారుల వివరాలను సర్వే యాప్ లో అప్లోడ్ చేశారు, ఇంకా ఎన్ని మిగిలి ఉన్నాయని వివరాలు ఆరా తీశారు. దరఖాస్తుదారుల వృత్తికి సంబంధించి యాప్ లో కొత్తగా చేర్చిన అప్షన్లు వస్తున్నాయా..? సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు దృష్టికి వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. పురాతన, శిథిలావస్థకు చేరిన పాతకాలం నాటి ఇళ్లలో నివాసం ఉంటున్న వారు ఎవరైనా వాటి స్థానంలో కొత్త ఇళ్లను నిర్మించుకునేందుకు ముందుకు వస్తే, అలాంటి వారి వివరాలను కూడా సర్వే యాప్ లో పొందుపర్చాలని అన్నారు. అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వపరంగా లబ్ధి చేకూరేందుకు వీలుగా జాగ్రత్తగా వివరాలు నమోదు చేయాలని, సర్వే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట మోపాల్ తహశీల్దార్ రామేశ్వర్, ఎంపీడీఓ మోహన్, ఎంపీఓ కిరణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి హన్మాన్ రాజ్ తదితరులు ఉన్నారు.

## శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో అమెరికా దేశస్థుడు ప్రత్యేక పూజలు



శంకర్‌పల్లి

శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మ సూత్ర మరకత శివాలయంలో మంగళవారం అమెరికా దేశస్థుడు స్వామివారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు చేశారు.ఆలయ అర్చకులు ప్రమోద్ ఆయనకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయకమిటీ సభ్యులు ఆయనను స్వామి వారి శేషవస్త్రంతో సన్మానించి స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు.స్వామి వారిని దర్శించుకోవడం అనుభూతి నిచ్చిందన్నారు.

# ఇంద్రకీలాద్రి ఆలయాన్ని సంరక్షించాలి...

**హిందు సంఘాల నాయకులు..**

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణంలోని వంద స్తంభాల గుడి( ఇంద్రకీలాద్రి) ఆలయాన్ని సంరక్షించాలని కోరుతూ హిందూ సంఘాల నాయకులు సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో ను కలిసి ఇంద్రకీలాద్రి ఆలయం గురించి వివరించి వినతి పత్రం అందజేశారు. అత్యంత పురాతన మైన ఈ వంద స్తంభాల గుడి వద్ద అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని వాటి నివారించాలని సబ్ కలెక్టర్ కు హిందూ సంఘాల నాయకులు కోరారు.

ఆలయం వద్ద గుర్తు తెలియని వ్యక్తులు ఓ వర్గానికి చెందిన వారు దర్గాను చిత్రీకరించే దిశగా ఏర్పాటు చేయడంతో హిందూ సంఘాల నాయకులు సబ్ కలెక్టర్ కు సమస్య గురించి తెలియజేశారు. హిందువుల మనోభావాలు దెబ్బతీస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా వ్యవహరించే అసాంఘిక శక్తుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇంద్ర కీలాద్రి ఆలయం వద్ద సీసీ కెమెరాలు,ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు బాలరాజు ,జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి, హిందూ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల మహార్యాలీ

**అమర వీరుల స్తూపం వద్ద నివాళి, ధర్నా చౌక్ లో నినాదాలు**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో గల దీక్షా శిబిరంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు 24వ రోజు మహా ర్యాలీ నిర్వహించి నిరసనలు వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా వినాయక్ నగర్ లోని తెలంగాణ అమరవీరుల పార్కు వద్ద అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి అక్కడి నుంచి ఎన్టీఆర్ చౌరస్తాలోని ధర్నా చౌక్ వద్దకు మహా పాదయాత్రగా వచ్చి నినాదాలు చేస్తూ ఆందోళన చేశారు. ముఖ్యంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజు, భూపేందర్ మాట్లాడుతూ తెలంగాణ అమరవీరుల త్యాగాలపై ఏర్పడ్డ రాష్ట్రంలో సమగ్ర శిక్ష ఉద్యోగులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని నిన్న ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగులతో జరిగిన చర్చలలో ఆర్థికపరమైన అంశాలపై స్పష్టత ఇవ్వకపోవడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇందుకు అనుగుణంగా రానున్న రోజుల్లో ఉద్యమాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ లక్ష్యం చేరే వరకు వదిలి పెట్టేది లేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్, కోశాధికారి ప్రసాద్, మహిళా అధ్యక్షురాలు గంగమని, రాజు, జాన్, సత్యపాల్, రవికిరణ్, పుష్ప, రాణి, వినోద, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రత పోలీసుల బాధ్యత

- చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠినంగా వ్యవహరించాలి
- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి
- పట్టణ పోలీస్ స్టేషన్ తనిఖీ

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని, ప్రజల భద్రతే పోలీసుల బాధ్యత అని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం పట్టణంలోని మందమర్రి సిఐ కార్యాలయం, పట్టణ పోలీస్ స్టేషన్ ను ఆయన మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, ఐపిఎస్ తో కలిసి తనిఖీ చేశారు. పట్టణ పోలీస్ స్టేషన్ కు చేరుకున్న ఆయనకు పోలీస్ అధికారులు మొక్కలను అందజేసి, స్వాగతం పలకగా, సాయుధ పోలీసులు గౌరవ వందనం చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీస్ అధికారులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు ప్రతి దరఖాస్తు పై తప్పనిసరిగా పిటిషన్ మేనేజ్మెంట్ లో అప్లోడ్ చేసి రిసిప్ట్ ఇవ్వాలని, వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లోని లాక్ అప్ రూమ్, రైటర్ రూమ్, రికార్డ్స్ రూమ్ పరిశీలించారు. అనంతరం సర్కిల్, పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పెండింగ్ కేసులు, నిందితుల అరెస్ట్, కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిదంగా స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పరిశీంచారు. ఈసందర్భంగా పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్ ఐజి మాట్లాడుతూ, శాంతి భద్రత నియంత్రణకై పోలీస్ స్టేషన్ పరిధిలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, ప్రధానంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లపై, ట్రబుల్ మాంగర్స్ పై ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. ముఖ్యంగా పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజల పట్ల అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, ప్రజలు సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చినప్పుడు వెంటనే స్పందిస్తూ, బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా భరోసా కల్పించాలన్నారు. ప్రజలు పోలీస్ స్టేషన్ కు వచ్చి ఏలాంటి సమస్య, సందేహాలు, సలహాలు, సూచనలు అడిగే లాగా ప్రజలకు వున్న నమ్మకానికి తగ్గాటుగానే పోలీసులు విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసిపి ఏ రవి కుమార్, మందమర్రి సీఐ కే శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్ఐ రాజశేఖర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఒ టి ఎస్ వినియోగంతో 20 లక్షలు రికవరీ

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



ఓటియస్ వినియోగించుకొని రైతులవద్ద నుండి 20 లక్షలు రికవరీ చేశారు. మాక్లూర్ ప్రాదామిక వ్యవసాయ సహకార సంఘం యందు, జిల్లాసహకార కేంద్రసహకారంతో, ఓటియస్ వినియోగించికొని 20 లక్షల రూపాయలు రికవరీ చేయడం జరిగిందని సొసైటీ అధ్యక్షులు బూరోళ్ల అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈయనతోపాటు మాజీఅధ్యక్షులు దయాకర్ రావు, బ్యాంక్ మేనేజర్, సొసైటీ సెక్రెట్రి బి.ప్రవీణ్, ఫీల్డ్ ఆఫీసర్, క్లార్క్ విజయ్ కుమార్, పాల్గొన్నారు.





# ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు కఠిన చర్యలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఇసుక అక్రమ రవాణా నియంత్రణకై కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటి వరకు ఇసుక డంప్ నుండి మాత్రమే ఇసుక తీయడం జరుగుతుందని, ఈ డంప్ సిసి కెమెరాల పర్యవేక్షణలో ఉంటుందని, చెక్ పోస్టుల ద్వారా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం చింతపల్లి వేబ్రిడ్జ్ నుండి 328 ట్రిప్పులలో 1 వేయి 312 మెట్రిక్ టన్నుల ఇసుకను 47 వేల 468 రూపాయలకు విక్రయించడం జరిగిందని, కొల్లూర్ వద్ద ఉన్న 3 వేబ్రిడ్జ్ ల నుండి 78 ట్రిప్పులలో సుమారు 2 వేల 340 మెట్రిక్ టన్నుల ఇసుకను 8 లక్షల 77 వేల 500 రూపాయలకు విక్రయించడం జరిగిందని, ఒక ట్రిప్పులో దాదాపు 30 మెట్రిక్ టన్నుల ఇసుక ఉంటుందని, అంతకు మించి ఉన్నట్లయితే అన్లోడింగ్ చేయడం జరుగుతుందని, ఒక కిలో ఇసుక సైతం నిబంధనలకు మించి లోడింగ్ చేయడం జరగలేదని వివరించారు. ఓవర్ లోడ్ తో ఇసుక తరలిస్తున్న అంశంలో 2023 సంవత్సరంలో 32 కేసులు నమోదు చేసి, 10 లక్షల 77 వేల 120 రూపాయలు, 2024 సంవత్సరంలో 4 కేసులు నమోదు చేసి 2 లక్షల 12 వేల 360 రూపాయలు జరిమానా రుసుము వసూలు చేయడం జరిగిందన్నారు. ఒక లారీ పట్టుబడినట్లయితే 1 లక్ష రూపాయలు, ట్రాక్టర్ అయితే 25 వేల రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. 2023 సంవత్సరంలో 139 ట్రిప్పులలో తరలిస్తున్న 556 మెట్రిక్ టన్నుల ఇసుకను సీజ్ చేసి 16 వేల 680 రూపాయలు, 2024 సంవత్సరంలో 686 ట్రిప్పులలో తరలిస్తున్న 2 వేల 744 మెట్రిక్ టన్నుల ఇసుకను సీజ్ చేసి 74 వేల 88 రూపాయలు జరిమానా వసూలు చేయడం జరిగిందన్నారు. ఇసుక డంప్, తరలింపు, వివరాల నమోదు వంటి అన్ని అంశాలు పారదర్శకంగా జరుగుతున్నాయని, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులకు ఇసుకను నిబంధనలకు లోబడి తరలించడం జరుగుతుందని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా నియంత్రణపై సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎక్కడైనా ఇసుక అక్రమంగా తరలించినట్లయితే తెలిస్తే సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం అందించవచ్చునని, తక్షణమే చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్ల, చెన్నూర్ మడలం అక్కెపల్లి, నెన్నెల మండలం ఖర్జి ప్రాంతాలలో ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ల తో జిల్లాలోని స్థానిక అవసరాలకు ఇసుకను వినియోగించడం జరుగుతుందని తెలిపారు. వార్తాపత్రికలు, న్యూస్ ఛానళ్ళలలో ఇసుక అక్రమ రవాణాపై వివిధ కోణాలలో వార్తలు వస్తున్నాయని, ఒక్కసారి ప్రజలలోకి వెళ్ళిన వార్తను తిరిగి తీసుకోలేమని, పాత్రికేయులు బాధ్యతగా వ్యవహరించి, ఈ అంశంపై నిజ నిర్ధారణ చేసుకొని, పూర్తి ఆధారాలతో వార్తలు ప్రచురించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



### బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు బింగి రమేష్ యాదవ్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బింగి రమేష్ యాదవ్ నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు బింగి రమేష్ యాదవ్ తెలంగాణ వాసులు, దేశవిదేశాలలో స్థిరపడిన, నివసిస్తున్న తెలంగాణ బిడ్డలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు.నూతన సంవత్సరం-2025 ఆరంభం సందర్భంగా వేడుకలను ప్రశాంతంగా, ఆనందంగా, ఎటు వంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా జరుపుకోవలసిందిగా,మద్యం సేవించి వాహనాలు నడుపొద్దని యువతకు రమేష్ యాదవ్ హితవు పలికారు.కొత్త ఆలోచనలు, ఆకాంక్షలు, సుస్పష్టమైన లక్ష్యాన్ని ఎంచుకుని క్రమశిక్షణ, నిబద్ధత,పట్టుదలతో ముందుకు సాగుతూ జీవితంలో ఉన్నతంగా ఎదగాలని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు బింగి రమేష్ యాదవ్ యువతను కోరారు.కొత్త సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం పాడిపంటలతో తులతూగాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని బింగి రమేష్ యాదవ్ అభిలషించారు.

## రెడ్ క్రాస్‌ను సందర్శించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీరాములు

### ఘనంగా సన్మానించిన నిజామాబాద్ రెడ్ క్రాస్ సొసైటీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాదు జిల్లా శాఖ రెడ్ క్రాస్ కార్యాలయం రక్త నిది, తలసేమియా కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర రెడ్ క్రాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీరాములు సందర్శించారు. ఈ సందర్భంగా పని తీరును తెలుసుకొని జిల్లా శాఖ చేపడుతున్న కార్యక్రమాలకు జిల్లా చైర్మన్ బుస్స ఆంజనేయులుకు, కార్యవర్గానికి అభినందలు తెలుపుతూ పలు సూచనలు తెలియజేసారు. జిల్లా రెడ్ క్రాస్ సభ్యుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ బుస్స ఆంజనేయులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోట రాజశేఖర్, కోశాధికారి కరిపే రవీందర్, కార్యదర్శి గోక అరుణ్ బాబు, నిజామాబాదు డివిజన్ చైర్మన్ డాక్టర్ శ్రీశైలం, జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయకర్త ఎస్. రవీందర్, బ్లడ్ బ్యాంకు మెడికల్ ఆఫీసర్ రాజేశ్వర్, పి.ఆర్.ఓ బొద్దుల రామకృష్ణ, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి నిజామాబాద్ రూరల్ సభ్యత్వ నమోదు ప్రక్రియ పూర్తి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ రూరల్ మున్సిపల్ కార్పొరేషన్ మండలంలో సభ్యత్వ నమోదు ప్రక్రియ విజయ వంతంగా పూర్తయింది. ఇందులో భాగంగా 6,580 సాధారణ సభ్యత్వాలు, 29 పోలింగ్ బూత్ కమిటీలు, 50 క్రియాశీల సభ్యత్వాలను విజయవంతంగా పూర్తి చేసి బిజెపి జిల్లా కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులచారికి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వేంకటేశ్వర్లుకు, బిజెపి రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా వీరు సాధారణ, క్రియాశీల సభ్యత్వాల అత్యధికంగా నమోదు చేసినందుకు మండల నాయకులు, కార్యకర్తలను అభినందించారు. రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మండలంలోని అన్ని డివిజన్లలో బిజెపి జెండా ఎగరేలా కృషి చేయాలని, ప్రతి కార్యకర్త మరింత శ్రద్ధతో పని చేయాలని సూచించారు. పార్టీ బలాన్ని మరింత పెంచేందుకు బూత్ స్థాయి నుంచి మండల స్థాయి వరకు గట్టి ప్రణాళికతో ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జంగిటి ఆనంద్ కుమార్, బిజెపి జిల్లా కార్యాలయ కార్యదర్శి ఆదీష్ కోర్వ, ఎస్సీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి. సందీప్ కూమార్, బిజేవైయం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యాదల నరేష్, సినీయార్ నాయకులు చింత శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆదర్శలో నూతన సంవత్సర వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలం నాగులవంచ శ్రీ ఆదర్శ హై స్కూల్లో నూతన సంవత్సర వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. 2024 కు వీడ్కోలు చెబుతూ.. 2025 కు స్వాగతం చెబుతూ విద్యార్థులు, ఉపాధ్యాయినీలు వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. కేక్ కట్ చేసి మిఠాయి పంచుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్, ప్రిన్సిపల్ చావా అరుణ్ కుమార్, ఉపాధ్యాయులు బోళ్ళా రేణుక, రెడ్డిమళ్ళ వినీల, కోసూరి శైలజ, చెరుకుమల్ల కిరణ్, బంధం నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## స్ట్రక్చర్ సమావేశంలో పలు అంశాలపై ఏకాభిప్రాయం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



సింగరేణి ఏరియా జిఎం కార్యాలయంలో మంగళవారం గుర్తింపు కార్మిక సంఘమైనా ఏఐటీయూసీ తో నిర్వహించిన 2వ నెల ఏరియా స్థాయి స్ట్రక్చరల్ సమావేశాల్లో పలు అంశాలపై ఏకాభిప్రాయం కుదిరింది. ఈ సమావేశంలో ఏరియాలోని కేకే 5 గని బ్యాంకెట్ హెడ్ షెడ్ మరమ్మత్తుల గురించి, శాంతిఖని గని భవిష్యత్తు కార్య ప్రణాళికలక గురించి, కాసీపేట గనికి సంబంధించిన సేఫ్టీ మెటీరియల్ గురించి, ఏరియాలోని క్వార్టర్ల డ్రైనేజీ వ్యవస్థను సరిచేయాలని, అదేవిధంగా యూనిఫాం స్టిచ్చింగ్ చార్జీలు 250 రూపాయలు ఇవ్వాలని కార్మిక సంఘ ప్రతినిధులు యాజమాన్యాన్ని కోరారు. అనంతరం ఏరియా జిఎం జి దేవేందర్ మాట్లాడుతూ, గుర్తింపు సంఘ నాయకులు ప్రస్తావించిన పనులను పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు ఏ విధంగా ఉత్పత్తి లక్ష్యసాధన సహకరించారో, అదేవిధంగా ఇక ముందు సైతం సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, రామకృష్ణాపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎండి అక్బర్ అలీ, ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, ఏరియా రక్షణ అధికారి ఎం రవీందర్, ఐఈడి ఎస్సి ఫణికుమార్, సివిల్ ఎస్ఈ రాము, శాంతిఖని గ్రూప్ ఏజెంట్ అబ్దుల్ ఖాదిర్, ఈ అండ్ ఎం డిజిఎం వెంకటరమణ, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## జిల్కార్ విజయానంద్‌కు జెసిఐ నేషనల్ అవార్డు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన జీలకర్ర విజయానంద్ జాతీయస్థాయి అవార్డును కైవసం చేసుకున్నాడు. ఇటీవల హైదరాబాద్ లోని నొవోటల్ హెచ్ఐసీసీ లో జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ అలుమ్ని క్లబ్ జాతీయ సదస్సులో జరిగిన అవార్డ్స్ ఫంక్షన్ లో 29 జోన్లు పాల్గొన్నాయి. ఇందులో నిజామాబాద్ నగరానికి చెందిన జిల్కార్ విజయానంద్ కు జోన్ 12 నుంచి 2024 సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు జాతీయ ఉత్తమ జేసీఐ అలుమ్ని క్లబ్ సభ్యుడిగా విన్నర్ అవార్డు దక్కింది. సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాతీయ చైర్మన్ అంబలగన్ చేతుల మీదుగా విజయానంద్ కు జాతీయ అవార్డును అందచేశారు. 2024 రీజియన్, జోన్ స్థాయిలోనూ విజయానంద్ కు విన్నర్ అవార్డులు దక్కాయి. జాతీయ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని విజయానంద్ హర్షం వ్యక్తం చేశారు. ఈ అవార్డు రావడానికి తను చేసిన కార్యక్రమాలకు సహకారం అందించిన ప్రతిఒక్కరికీ ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో జాతీయ అధికారులు వినయ్ మెహత, మనోజ్ టక్కర్, జోన్ 12 చైర్మన్ జి వి ఎన్ రాజు, జోన్ అధికారులు నవీన్ చవల్ల, డివిఎస్పి గుప్త, విశాఖ, శీతల్, శ్రీచందన, పూర్వ అధ్యక్షుడు హరిదర్షన్ సలికే, సమీర్షా, వేముల చంద్రశేఖర్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## మెట్టు గొట్టుముకుల రోడ్డు నిర్మాణానికి మహర్ధశ..

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ మండల మెట్టు, గోటుముకుల రోడ్డు నిర్మాణానికి మహర్ధశ వచ్చింది. ఆర్మూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ రెడ్డి సహకారముతో, 2 కోట్ల 3లక్షలు మంజూరయ్యాయి. తెలంగాణా రాష్ట్ర పంచాయత్ రాజ్ గ్రామీనాభివృద్ధి శిశు సంక్షేమశాక మంత్రి, దనసరి అనసూయ సీతక్కను ,ఆర్మూర్ నియోజవర్గాని రోడ్ల నిర్మాణానికి నిధులు కావాలని కోరగా,, మాక్లూర్ మండలానికి 2 కోట్ల 3 లక్షలు మంజూరయ్యాయి. మెట్టు,గోటుముకుల ,మీదుగ లక్నపూర్ ఆంధ్రనగర్, రాంనగర్ వరకు 3. 85 కిలోమీటర్లు రోడ్డు నిర్మాణం చేపట్టానున్నారు.అంతేకాకుండా ఆర్మూర్ నియోజకవర్గం నందిపేట్, ఆర్మూర్ మండలపరిది గ్రామాల పలుకొత్తరోడ్ల నిర్మాణం, బిటి రెనువల్యూ కొరకు నిధులు కోరడం జరిగిందని పీవీఆర్ తెలియజేశారు. ఆర్మూర్ నియోజక వర్గం రోడ్ల నిర్మాణానికి 19 కోట్ల 87 లక్షలు మంజూరయ్యయని, వినయ్ రెడ్డి తెలిపారు.

## మతి స్థిమితం లేని వ్యక్తి కుమారునికి డబ్బులు అందజేత..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణం రాకాసీపేట్ లోని పసుపు వాగు వద్ద మతిస్థిమితం లేని సాయన్న ను చికిత్స నిమిత్తం మంగళవారం 108వాహనంలో బోధన్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించడం జరిగింది. పేషంట్ కేర్ సిబ్బంది తడపు ఖుశ్వంత్ చంద్ర, సెక్యూరిటీ గార్డు లు రోగి వద్ద డబ్బులు ఉండడం గమనించారు. సెక్యూరిటీ గార్డు అనిల్ కుమార్, ఖుశ్వంత్ చంద్ర లు మతి స్థిమితం లేని సాయన్న కుమారునికి సమాచారం అందించి దగ్గర ఉన్న 32,000 రూపాయల నగదును అతనికి అందజేశారు.

## సామూహిక కుంకుమార్చన, అన్న ప్రసాద వితరణ మహోత్సవం..





టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని కోటగల్లి ప్రాంతంలో కొలువుదిరిన శ్రీ కోట దుర్గమ్మ ఆలయప్రాంగణంలోమంగళవారం సామూహిక కుంకుమార్చన అన్న ప్రసాద వితరణ మహోత్సవాన్ని ఘనంగాచేపట్టారు,అంతకుముందుఅమ్మవారినిఅందంగాఅలంకరించి, ప్రత్యేక పూజాలుచేపట్టారు. ధూప, దీప, నైవేద్యం సమర్పించి హారతులు ఇచ్చారు. అమ్మవారి భక్తుడు దీకొండ అరుణ్- రమేష్ వారిఆర్థికసౌజన్యంతోమధ్యాహ్నం భక్తులకు అన్న ప్రసాద వితరణ మహోత్సవంచేపట్టారు.అనంతరం అన్న ప్రసాద వితరణ దాతకు శ్రీ కోట దుర్గమ్మ ఆలయ కమిటీ ప్రతినిధులు పూలమాల, జ్ఞాపిక, శాలువాతోఘనంగాసన్మానించారు. జగన్మాత ఆశీర్వాదములు వారిపై వారి కుటుంబ సభ్యులపై ఎల్లవేళలా ఉండాలని మనసారా ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కోట దుర్గమ్మ ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు పత్తి శ్రీకాంత్, అధ్యక్షుడు ఉప్పరి లింగం తో పాటు ఆలయకమిటీప్రతినిధులు, అమ్మ స్వాములు,కాలనీవాసులు, అమ్మవారి భక్తులు, అందరూ అధిక సంఖ్యలో హాజరై శ్రీ కోట దుర్గమ్మ కృపకు పాత్రులయ్యారు.

# విజిల్ ఫోక్ యూట్యూబ్ ఛానల్ ఆవిష్కరణ

### ఏం పిల్లడో వెళ్దాం వస్తావా పాట ప్రోమో విడుదల

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

పట్టణంలోని పాలచెట్టు పంచముఖ హనుమాన్ దేవాలయంలో సోమవారం పట్టణానికి చెందిన కొరియోగ్రాఫర్, డైరెక్టర్ సునర్కార్ రాంబాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విజిల్ ఫోక్ యూట్యూబ్ ఛానల్ ఆవిష్కరణ, ఏం పిల్లడో వెళ్దాం వస్తావా పాట ప్రోమో ను విడుదల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నేతకాని మహర్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేష్ నేతకాని, అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బండి సదానందం యాదవ్, అంజనీపుత్ర ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి, కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు గుంట శ్రీశైలం లు ముఖ్య అతిథులుగా హాజరై, యూట్యూబ్ ఛానల్ లోగో తోపాటు పాట ప్రోమో ను విడుదల చేశారు. అనంతరం అతిథులు మాట్లాడుతూ, ముందుగా నూతనంగా యూట్యూబ్ ఛానల్ ఏర్పాటు చేసిన రాంబాబును అభినందించారు. జానపద పాటలో ప్రధాన పాత్రదారులుగా ఉదారి చంద్ర మోహన్ గౌడ్, సిరి రావుల చారి లు నటించడం జరిగిందని తెలిపారు. యూట్యూబ్లో జానపద పాటలను ప్రజలు చాలా ఆదరిస్తున్నారని, రానున్న రోజుల్లో సందేశాత్మక లఘు చిత్రాలు తీయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాట రచయిత విత్తనాల శ్రీనివాస్, ప్రొడక్షన్ ఇంచార్జ్ మూదారపు శేఖర్, శ్రావణ్,అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ సాయి,శ్రీరామ్‌లు పాల్గొన్నారు.






## శాంతియుత వాతావరణానికి నూతన సంవత్సరం ప్రతీక కావాలి

### తాసిల్దార్ కూరపాటి అనంతరాజు



**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**

చింతకాని మండల ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన తాసిల్దార్ కూరపాటి అనంతరాజు. 2025 నూతన సంవత్సరములో ఆనందంగా,మరింత ఉత్సాహంగా, ఉల్లాసంగా, మంచి వాతావరణంలో, సరికొత్త ఆలోచనలతో ముందుకెళ్లాలని ఆయన సూచించారు .రెవెన్యూ ,భూ సమస్యలను శాంతియుత వాతావరణంలో తాసిల్దార్ కార్యాలయానికి వచ్చి పరిష్కరించుకోవచ్చునని ఆయన తెలిపారు. సమస్యను తన దృష్టికి తీసుకు రావలసిన బాధ్యత ప్రజల మీద ఉందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## సబ్ కలెక్టర్ కార్యాలయం సూపరిండెంట్‌కు మాల సంఘం నాయకుల వినతి సమర్పణ..

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



మాల సంఘం తెలంగాణా ఆధ్వర్యంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ ఆఫీస్ సూపరిండెంట్ కి మాల సంఘం డివిజన్నాయకులు మంగళవారం దేశాయిపేట్ బిచ్కుంద ప్రశాంత్ కుమార్ బంగారు మైశయ్య వినతి పత్రం అందచేశారు.ఈ సందర్భంగా దేశాయిపేట్ బిచ్కుంద ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి ఇప్పటివరకు కార్పొరేషన్లలో లోన్లు దళిత బందు మూడు ఎకరాల భూ పంపిణీ ఏ కులాలకు ఎక్కువలబ్ధిపొందాయోతెలంగాణ ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలి.ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును 341 ఆర్టికల్ప్రకారంరాజ్యాంగవ్యతిరేకం అని అందుకు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రద్దు చేయాలి. ప్రభుత్వ రంగాలలో అమలు చేస్తున్నారు రిజర్వేషన్ను ప్రైవేటు రంగాలలో కూడా రిజర్వేషన్ అమలు చేయాలి. బిఎడ్ డిఎడ్ ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు స్కాలర్షిప్లు ఫీజు రీయింబర్స్మెంట్ విద్యార్థుల అకౌంట్లోకి వెంటనే విడుదల చేయాలి.. ఈ దేశంలో ఉన్న భూములను జాతీయం చేయాలి. కేజీ టు పీజీ విద్యను ఉచిత విద్యను అందించాలి. ప్రస్తుతం జనాభా లెక్కల ప్రకారం ఎస్సీలకు ఉన్న రిజర్వేషన్ 15% నుండి 30%కుపెంచాలనిఅన్నారు.ఈకార్యక్రమంలోదళితనాయకులు బంగారు మైశయ్య,తెలంగాణ మాల సంఘం వ్యవస్థాపకులు అయ్యల సంతోష్,డివిజన్ నాయకులు గైని రవి, న్యాలకంటి సంతోష్ , నీరడి ప్రశాంత్,రెడ్డి దత్తు, మాదానిఅక్షయ్,తదితరులు, పాల్గొన్నారు.

## జిల్లా విద్యార్థులకూ, ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### ఏఐఎస్బి జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్..

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



ఉమ్మడి జిల్లా విద్యార్థులకూ,ప్రజలకూ 2024 సంవత్సరనికి వీడ్కోలు పలుకుతూ 2025 నూతన సంవత్సరానికి స్వాగతిస్తూనమని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్.ఉమ్మడి జిల్లా విద్యార్థులకూ,ప్రజలకూ నూతన సంవత్సరా శుభాకాంక్షలు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసంవత్సరంపడినబాధలు,కష్టాలు,నష్టాలు పూర్తిగా తొలగిపోయి రేపటి నుంచి నూతన సంవత్సరం అందరి ఇళ్లలో సుఖ, సంతోష,ఐశ్వర్యఆరోగ్యాలతో,అన్నందోస్తావాళ్ళుకొత్త జీవితాన్ని నింపే విధంగా చూడాలంటూ. కరోనా,ఓమిక్రాన్ ల బారినపడకుండాచూడాలంటూ ఆయనభగవంతునిప్రార్థించారు. దేశానికి వెన్నుముక ఆయినా అన్నదాతల కుటుంబాలు ఆయు రారోగ్యాలతో,సిరి సంపాదలతో,ధాన్య దాన రాశులతో నిండుగా ఉండాలని అయన ఆకాశ్నించారు. ఈ నూతన సంవత్సరంలో ఎవరికీ ఎలాంటి ఆపదలు రాకుండా ఆ భగవంత ుడు ఎల్లవేళలా అండగా ఉండాలంటూ ఆయన ఈ సందర్భంగా భగవంతుడుని ప్రార్థించారు.

## కామారెడ్డి జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు



### మెక్కా సాయిమాదిగ ఎం.ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు

**టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:**

నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేసిన మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మెక్క సాయి మాదిగ ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అలాగే ఈ నూతన సంవత్సరంలో జరిగే పరీక్షలో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని కోరారు.

## కెజిబివి పాఠశాలను పరిశీలించిన డిఈఓ

**టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్**



మండలంలోని కస్తూరిబా విద్యాలయాన్ని మంగళవారం జిల్లా విద్యాధికారి సోమ శేఖర శర్మ ఆకస్మికంగా సందర్శించారు. బాలికలు సమాజ అభివృద్ధికి బాలికా పాఠశాలలను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. కేజీబీవీ నడుస్తున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. సమ్మెలో లేని, డిప్యూటేషన్ పై వచ్చిన ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. కేజీబీవీనీ ఎప్పటి కప్పుడు పరిశీలిస్తున్న మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్యను అభినందించారు.

## నిజామాబాద్ జిల్లా మహిళా జట్టుకు సీఎం కప్ సాఫ్టాల్ ఛాంపియన్షిప్ ట్రోఫీ





### రన్నర్ అప్ ట్రోఫీని దక్కించుకున్న పురుషుల జట్టు

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్**

నిజామాబాద్ జిల్లా మహిళ సాఫ్ట్ బాల్ జట్టు తెలంగాణ రాష్ట్ర స్థాయి సీఎం కప్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ ట్రోఫీని కైవసం చేసుకుంది. అదే విధంగా పురుషుల జట్టు సైతం ద్వితీయ స్థానంలో నిలిచి రన్నర్ అప్ ట్రోఫీని దక్కించుకుంది. ఈనెల 28 నుంచి 31 వరకు మెదక్ జిల్లా లోని ఇందిరాగాంధీ స్టేడియంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర సీఎం కప్ - 2024 సాఫ్ట్ బాల్ పోటీలలో మహిళల గ్రాండ్ ఫైనల్ లో జిల్లా జట్టు సిద్దిపేట జట్టుపై 1- 0 పరుగుల తేడాతో విజయం సాధించి టోర్నమెంట్ ఛాంపియన్గా నిలిచింది.పురుషుల గ్రాండ్ ఫైనల్ లో హైదరాబాద్ జట్టుతో జరిగిన మ్యాచ్ హెూరాహెూరీగా ఉత్కంఠ భరితంగా సాగింది. దీంతో ఆట ముగిసే సమయానికి 6 -7 పరుగుల తేడాతో ఓటమి చెందిన జిల్లా పురుషుల జట్టు టోర్నమెంట్ లో ద్వితీయ స్థానంలో నిలిచి రన్నర్ అప్ ట్రోఫీని అందుకున్నట్లు జిల్లా జిల్లా యువజన క్రీడల అధికారి జె. ముత్తన్న, జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్ తెలిపారు. జిల్లా జట్లు విజయం సాధించడం పట్ల జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ చైర్మన్ బద్దం లింగారెడ్డి, అధ్యక్షుడు వి. ప్రభాకర్ రెడ్డి, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి బొజ్జ మల్లేష్ గౌడ్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు లింగయ్య, ప్రధాన కార్యదర్శి గంగాధర్, జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్. మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సొప్పరి వినోద్, జిల్లా సాంఘిక సంక్షేమ పాఠశాలల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ పి. నీరజ రెడ్డి, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ లు జైడి రాజ్ కుమార్, పవన్, సంగీతరావు, రాజేందర్, వెంకటేశ్వర రావు, చిప్ప నవీన్, సురేష్, భూపతి, ఎస్. గంగాధర్ తదితరులు అభినందించారు. జిల్లా జట్లకు కోచ్ మేనేజర్లుగా ఎం. గంగ మోహన్, ఎం. సుజాత, ఈ. నరేష్, హెచ్. అనికేత్ లు వ్యవహరించారు.

## కార్పోరేట్ విద్య, వైద్యం దోపిడిని అరికట్టేందుకు ప్రత్యేక చట్టం వేయాలి

### బహుజన లెఫ్ట్ (బహుజన కమ్యూనిస్టు) బిఎల్ పి రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ డిమాండ్




**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ కార్పోరేట్ విద్య, వైద్య సంస్థల దోపిడిని అరికట్టాలని బహుజన లెఫ్ట్ పార్టీ (బహుజన కమ్యూనిస్టు) బిఎల్ పి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లోని నల్లకుంట లోగల బహూజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన రాష్ట్ర కమిటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమది ప్రజా ప్రభుత్వమని చెపుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ విద్య వైద్య దోపిడిని అరికట్టడానికి ఒక ప్రత్యేక చట్టం చేయాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రభుత్వ విద్య, వైద్యం సామాన్యులకు అందుబాటులోకి తేవాలని దండి వెంకట్ డిమాండ్ చేశారు. ప్రైవేట్ కార్పోరేట్ విద్య వైద్యం ప్రజల రక్తమాంసాలతో వేలాది కోట్ల రూపాయల లాభాలను పొందుతున్నారని తెలిపారు. విద్య, వైద్య, సంస్థల దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేస్తూ ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర వ్యవస్థాపక మ అధ్యక్షుడు నల్లా సూర్యప్రకాష్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. సిద్ది రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సబ్బని లత, ఎం. ఎం. గౌడ్, ఎ. శ్రీశైలం, కార్యదర్శులు వడ్ల సాయి కృష్ణ, ఎన్. ఎల్లన్న, రాష్ట్ర కోశాధికారి మారోజు సునీల్ కుమార్, అజయ్, చాట్ల పోశవ్వ, అరుణ, ఎస్. డి. మహిమూద్, సయ్యద్, సి. హెచ్. కళా, అన్ని జిల్లాల రాష్ట్ర కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## రైతుల ఖాతాలలో 95.24 కోట్లు జమ

### జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో 317 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలతో రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి 95 కోట్ల 24 లక్షల రూపాయల నగదు సంబంధిత రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ప్రతిపాదించిన 326 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇప్పటి వరకు 317 కొనుగోలు కేంద్రాల ద్వారా 73 వేల 741 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, ఇందులో 23 వేల 982 మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యం ఉందని, సంబంధిత 8169 మంది రైతుల ఖాతాలలో 95 కోట్ల 24 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 24 రైస్ మిల్లులకు సిఎంఆర్ అనుమతులు జారీ చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని 147 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు లక్ష్యం పూర్తి చేసి, మూసి వేయడం జరిగిందని తెలిపారు.

## శ్రీ కనక దుర్గాదేవి ఆలయానికి దీపం చ మాయిల్ విరాళంగా అందజేత.....

**టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:**



బాన్సువాడ పట్టణంలోని సంగమేశ్వర్ కాలనీలో గల శ్రీ కనక దుర్గాదేవి ఆలయానికి మంగళవారం అమ్మవారి భక్తుడు గాజుల రాజేశ్వర్ 2 దీపం చిన్న చెమైలను ఆలయానికి విరాళంగా అందజేశారు. ఆలయ అర్చకులు మఠం సంతోష్ అప్ప కు అప్పగించారు. ఈ కార్యక్రమంలో శ్రీకనక దుర్గాదేవి ఆలయ కమిటీ అధ్యక్షుడు అంబిలి పూర్ రాజు గురుస్వామి తోపాటు గాజుల రాజేశ్వర్, కట్టాల ప్రణీత్ గౌడ్, ఆలయ కమిటీ ప్రతినిధులు, పాల్గొన్నారు.

## కామ్రేడ్ యానాల వీరారెడ్డి కి విప్లవ జోహార్లు

**టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం**

కామ్రేడ్ యానాల వీరారెడ్డి 34 వ వర్ధంతి సందర్భంగా జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోకామ్రేడ్ యానాల వీరారెడ్డి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్ మాట్లాడుతూ... యానాల చంద్రమ్మ - జోగిరెడ్డిల తొలిచూలు బిడ్డడు కామ్రేడ్ యానాల వీరారెడ్డి. చిన్న వయస్సు నుండే విప్లవ రాజకీయాల వైపు ఆకర్షితుడైనాడు."పల్లెలే మా పాఠశాలలు ప్రజలే మా గురువులు" అంటూ దోపిడీ,పీడనను ఎదిరిస్తూ చదువుకొంటున్న తరుణంలో విప్లవ విద్యార్థి సంఘంలో చేరి విద్యార్థి సమస్యలపై అనేక పోరాటాలు చేసినాడు. పిడిఎస్ యు విద్యార్థి సంఘం నల్లగొండ జిల్లా నాయకుడిగా, జిల్లా అధ్యక్షుడిగా,రాష్ట్ర నాయకుడిగా ఎదిగి నల్లగొండ జిల్లా పోరాటాల తల్లి ఒడిలో విద్యార్థి సమస్యల పరిష్కారంకై అనేక పోరాటాలు నిర్వహించి,విద్యార్థులను చైతన్యవంతం చేసినాడు. కామ్రేడ్ యానాల వీరారెడ్డి పార్టీ పిలుపు మేరకు దేవరకొండ ప్రాంతానికి తరలివెళ్లి అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యల పరిష్కారానికై ఉద్యమాలు నడిపినాడు.భూస్వామ్య దోపిడీ శక్తులకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించి ప్రజలను సంఘటితం చేసి ప్రజా ఉద్యమాన్ని నిర్మించాడు. సారా మహమ్మారికి వ్యతిరేకంగా,సారా కాంట్రాక్టర్ల దోపిడీని,ఎరువుల బ్లాక్ మార్కెట్ ను అరికట్టాడు.భూ పోరాటాలకు ప్రజలను సమాయత్తం చేసాడు. ఈ పోరాటాలతో బెంబేలెత్తిన కొంత మంది కామ్రేడ్ యానాల వీరారెడ్డిని కిడ్నాప్ చేసి తీవ్ర చిత్రహింసలకు గురిచేసి హత్యాయత్నానికి పూనుకున్నారు.చివరకు ప్రజల సహకారంతో రక్షించబడినాడు. మతోన్మాదానికి వ్యతిరేకంగా దేవరకొండలో వేలాదిమందితో భారీ సభను కామ్రేడ్ యానాల వీరారెడ్డి నాయకత్వం వహించి నిర్వహించాడు.దీని కొనసాగింపుగా నల్లగొండ జిల్లా కేంద్రంలో మతోన్మాదానికి వ్యతిరేకంగా లక్ష మందికి పైబడి భారీ బహిరంగ సభను నిర్వహించడం జరిగింది.ఈ సభకు జనాన్ని సమీకరించే పనిలో బైక్ పై వెల్లుతుండగా కొండ మల్లెపల్లి సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురై కామ్రేడ్ యానాల వీరారెడ్డి డిసెంబర్,31,1990 న అమరుడైనాడు. కామ్రేడ్ వీరారెడ్డి కలలుగన్న ఆశయాలని కొనసాగించడమే తనకిచ్చే ఘనమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసి సబ్ డివిజన్ నాయకులు పోలేబోయిన పేద లింగయ్య, గ్రామ కార్యదర్శి వాడకల బయన్న, గోపయ్య, సురేష్, రెగటి రాములు, అవిలమ్మ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
01-01-2025


## స్టార్ త్రినేత్రం క్యాలెండర్ ఆవిష్కరణ



### ఆవిష్కరించిన పీఏసీఎస్ ఛైర్మన్ రాజేష్ ఖన్నా

**వర్ధన్నపేట,31డిసెంబర్,టైమ్స్ ఆఫ్ వార్త:**
వర్ధన్నపేట మండలం కొత్తపెల్లి గ్రామంలో మంగళవారం వర్ధన్నపేట పీఏసీఎస్ ఛైర్మన్ రాజేష్ ఖన్నా స్టార్ త్రినేత్రం దినపత్రిక 2025 సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. స్టార్ త్రినేత్రం పత్రిక జర్నలిజంలో కొత్త ప్రమాణాలు ఏర్పరచాలని అన్నారు. నూతనంగా ప్రారంభమైన స్టార్ త్రినేత్రం పత్రిక ఎల్లవేళలా ప్రజల గుండెల్లో విశ్వాసాన్ని సంపాదించుకోవాలని ఆకాంక్షించారు. ప్రజల సమస్యలను వాస్తవాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావడంలో స్టార్ త్రినేత్రం పాత్ర ప్రత్యేకంగా ఉండాలని, ఇది పత్రికా స్వేచ్ఛకు అద్భుతమైన ఉదాహరణగా నిలవాలని పేర్కొన్నారు. దీని ద్వారా సామాజిక, ఆర్థిక విషయాలపై ప్రజల అవగాహన పెరుగుతుందని చెప్పారు. వర్ధన్నపేట మండలంలోని ప్రజల అభివృద్ధి కోసం తాను నిరంతరం కృషి చేస్తానని, పత్రికా స్వేచ్ఛకు అండగా నిలుస్తానని వారు తెలిపారు.

# ఫణిగిరి బౌద్ధ శిల్పాలు అద్భుతం

### కొనియాడిన విదేశీ బౌద్ధ పరిశోధకులు..చరిత్రను వివరించిన శివనాగిరెడ్డి





**టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం**
మండల కేంద్రం నాగారానికి 5 కి.మీ. ల దూరంలో ఉన్న రెండు వేల ఏళ్ల నాటి ఫణిగిరి బౌద్ధ క్షేత్రాన్ని సందర్శించిన విదేశీ బౌద్ధ పరిశోధకులు, స్థానిక ప్రదర్శనశాలలోని శిల్పాలను కొనియాడారని పురావస్తు పరిశోధకుడు, ప్లీచ్ ఇండియా, సీఈఓ, బుద్ధవనం కన్సల్టెంట్, డా. ఈమని శివనాగిరెడ్డి చెప్పారు. న్యూజిలాండ్ కు చెందిన ప్రొ.సారా, ఆస్ట్రేలియాకు చెందిన ప్రొ.జాఫ్రీషా, ఫణిగిరి కొండల పైనున్న బౌద్ధారామాన్ని మంగళవారం నాడు సందర్శించారు. స్థూపం, చైత్య గృహాలు, శిలామండపాలు, విహారాలు, స్థానిక ప్రదర్శనశాలలోని సిద్ధార్థుని జననం, మహాభినిష్క్రమణం, బుద్ధుని ధర్మ చక్రప్రవర్తన, జాతక కథల బుద్ధుని శిల్పాల గురించి వారికి వివరించారు. క్రీ.పూ. 1- క్రీ.శ.4 శతాబ్దాల మధ్య ఫణిగిరి గొప్ప బౌద్ధ క్షేత్రంగా విరసిలిందని ఆయన వారికి చెప్పారు. సర్పంచ్ గట్టు నర్సింహారావు వారికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఫణిగిరి మ్యూజియం సిబ్బంది వీరయ్య, యాకయ్య, కార్తీక్ పాల్గొన్నారు.

## షెడ్యూల్డ్ కులముల ఉప వర్గీకరణపై బహిరంగ విచారణ

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



షెడ్యూల్డ్ కులముల ఉప వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమీషన్ ప్రతినిధి, తెలంగాణ రాష్ట్ర హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ ఆధ్వర్యంలో జనవరి 3, 2025న ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో బహిరంగ విచారణ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిధిలోని ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, కుమ్రంభీం ఆసిఫాబాద్ ప్రజల అభిప్రాయాలను బహిరంగ విచారణలో స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. జనవరి 3, 2025న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జరుగనున్న బహిరంగ విచారణలో జిల్లాలోని అన్ని ఎస్సి కులాల సంఘాల ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై, తమ అమూల్యమైన అభిప్రాయాలు, వినతులు సమర్పించవచ్చునన్నారు.

## మున్సిపల్ ఛైర్మన్ వెన్ రెడ్డి రాజును మర్యాద పూర్వకంగా కలిసిన రాయల్ యూత్ సభ్యులు

**టైమ్స్ ఆఫ్ వార్త మునుగోడు రిపోర్టర్ గజం శ్రవణ్**



చౌటుప్పల్ మున్సిపాలిటీ 20 వ వార్డు కౌన్సిలర్ ఎండీ బాబా షరీఫ్ సహకారంతో రాయల్ యూత్ సభ్యులు మున్సిపాలిటీ ఛైర్మన్ వెన్ రెడ్డి రాజు ను మర్యాద పూర్వకంగా కలవటం జరిగింది .అనంతరం యూత్ సభ్యులు ఛైర్మెన్ వెన్ రెడ్డి రాజు తో మాట్లాడుతూ యూత్ బిల్డింగ్ నిర్మాణం కొరకు మిగిలి ఉన్న పనులను పూర్తి చేయుట కొరకు ఛైర్మన్ సహకారం కోరడం జరిగింది. ఈ విషయం పై ఛైర్మన్ వెన్ రెడ్డి రాజు సానుకూలంగా స్పందించారు. అతి త్వరలోనే పనులు చేపడదం అని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బాబాషరీఫ్ షాదీఖాన ఛైర్మన్ కరీం, యూత్ ప్రెసిడెంట్ యునూస్,షఫయాత్, షరీఫ్,ఎజాస్ పాషా, జమీర్,ఖలిల్,అబ్దుల్లా,అజ్జు, కోశాధికారి సయ్యద్ అలీం,ప్రధాన కార్యదర్శి ఫర్దిన్, మరియు యూత్ సభ్యులు మున్నా,ఆర్షద్,సమద్, ఫర్హాన్,జావిద్,సమీర్,ముఖీమ్,ముజ్జు,జుబైర్, ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు...

## రాపర్తి కర్ణాకర్ గౌడ్ కుమార్తె పుట్టిన రోజు వేడుకలు



**టైమ్స్ ఆఫ్ వార్త మునుగోడు గజం శ్రవణ్**
సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం శ్రీ కంఠమహేశ్వర దేవస్థానం అధ్యక్షులు రాపర్తి కరుణాకర్ గౌడ్ కుమార్తె రాపర్తి అక్షర జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో అయ్యప్పలు గురుస్వామి ఐలయ్య, దూసర వెంకటేష్ గౌడ్, ఉప్పల శ్రీను, రాసల యాదయ్య ,బుగ్గ రాములు, డాక్టర్ కిరణ్ ,తదితరులు పాల్గొన్నారు

## టిఎస్ యుటిఎఫ్- 2025 డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ

**టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్**



టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 సంవత్సర డైరీ,వాల్ క్యాలెండర్లు, స్టిక్కర్ క్యాలెండర్లను మంగళవారం నాడు మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025 డైరీ, క్యాలెండర్లు, స్టిక్కర్ క్యాలెండర్లు ఆకర్షణీయంగా ఉన్నాయని, ఉద్యోగ ఉపాధ్యాయులకు క్యాలెండర్లు, డైరీలు దిక్సూచిగా ఉపయోగపడతాయన్నారు. విద్యారంగ అభివృద్ధిలో ఉపాధ్యాయులు మంచి ఫలితాలు సాధించే విధంగా తగు కృషి చేయాలని కోరారు. ఉపాధ్యాయులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగు లోతు .రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, బడ్జెట్ లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు చిన్న రంగారావు, మండల ఉపాధ్యక్షురాలు బి. సౌభాగ్య లక్ష్మి, మండల కార్యదర్శి పి .నరసింహారావు, సీనియర్ నాయకులు నరసింహ చార్యులు, నాగ మహేష్, బి.వెంకన్న, గౌసుద్దీన్,పి. సరస్వతి, ఎం. మురళి జల్లా సత్యనారాయణ, ఆర్ శ్రీనివా సరావు, మంగతయారు, కృష్ణకుమారి, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు అభినందనలతో. జి రామకృష్ణ బోనకల్ మండల ప్రధాన కార్యదర్శి, మండల అధ్యక్షులు జిసిహెచ్ రంగారావు) టీఎస్ యుటిఎఫ్, బోనకల్

## కామ్రేడ్ యానాల వీరారెడ్డి ఆశయ సాధన కోసం పోరాడుదాం

### సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ



**టైమ్స్ ఆఫ్ వార్త, నాగారం**
ఉద్యమ కెరటం కామ్రేడ్ యానాల వీరారెడ్డి 38 వ వర్ధంతి సందర్భంగా వర్ధమానుకోట ఎక్స్ రోడ్డు స్థూపం వద్ద లిజెండా ఆవిష్కరణ ఏఐకేఎంఎస్‌డివిజన్ కార్యదర్శి సంపేట కాశయ్య చేశారు. అనంతరం ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్ మాట్లాడతూ కామ్రేడ్ యానాల వీరారెడ్డి వర్ధమానుకోట గ్రామంలో యానాల చంద్రమ్మ - జోగి రెడ్డి ల, మధ్య తరగతి కుటుంబంలో జన్మించి చిన్న తనం నుండే విప్లవ రాజకీయలకు ఆకర్షితుడై పిడిఎస్‌యు విద్యార్థి సంఘంలో పనిచేస్తూ పార్టీ నిర్ణయం కొరకు నల్లగొండ ప్రాంతంలో చదువుకుంటూ పిడిఎస్‌యు లో పనిచేస్తూ పిడిఎస్సి రాష్ట్ర కమిటీ సభ్యుడిగా నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా పని చేస్తూ విద్యార్థుల సమస్యల కోసం నిరంతరం పోరాడాడు. దేవరకొండ,నల్లగొండ ప్రాంతాలలో విద్యార్థుల సమస్యలతో పాటు కూలి రేట్ల కోసం, పాలేరుల జీతాల పెంపు కోసం, సారా కాంట్రాక్టర్లకు వ్యతిరేకంగా పోరాడాడు. అనతికాలంలోనే ఆ ప్రాంత ప్రజల అభిమానం పొందాడు. పేద కుటుంబాలకు, కార్మికులకు ఇండ్లు పంపిణి చేశాడు, దేవరకొండ, నల్గొండ ప్రాంతం కాకుండా మహబూబనగర్, రంగారెడ్డి జిల్లాల సరిహద్దు గ్రామాలలో ఉద్యమన్ని విస్తరించాడు అని అన్నారు. దేవరకొండ లో 1990 డిసెంబర్ 25 న వేలాది మందితో సభ నిర్వహించి, దాని కొనసాగింపుగా 1991 జనవరి 3 న నల్గొండ జిల్లా కేంద్రంలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభకు జనాన్ని సమీకరించే పనిలో బైక్ పై వెళ్తుండగా రోడ్డు ప్రమాదంలో అమర్ రక్తం చెందాడు. పిడిత ప్రజల విముక్తి కోసం తన తుది శ్వాస వరకు పోరాడి అమరుడు అయిన కా,, వీరారెడ్డి ఆశయ సాధన కోసం పోరాడుదాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ డివిజన్ అధ్యక్షుడు తడకమళ్ల సంజీవ్,ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు జాజుల సామెలు, భయం లింగయ్య, కడారి సైదులు, జానీ, వీరష్, పడిశాల సంజీవ,కొండం నాగరాజు, వంగూరి వెంకన్న, సోమయ్య, బొమ్మగాని జానీ, బుర్ర ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## న్యూ ఇయర్ జోష్

(మొదటి పేజీ తరువాయి)..

న్యూ ఇయర్ ముగింపు కావడంతో ఎక్సైజ్ అధికారులు సైతం వారం నుంచే వైన్స్‌ల వారీగా టార్గెట్స్ పెట్టి మద్యం కోసం డీడీలు కట్టించారు. వైన్స్‌ల పరిధిలో ఉన్న బెల్ట్ షాపుల్లోనూ అధిక మద్యం అమ్మాలని అధికారులే నేరుగా నిర్వాహకులకు మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా వైన్స్‌లు, బార్లు, బెల్ట్‌షాప్‌ల్లో రోజువారీ అమ్మకాల కంటే ఐదింతలు అమ్మే అవకాశముంది. వైన్స్‌లో స్టాక్ అయిపోయిందన్న నెపంతో అర్ధరాత్రి తర్వాత నుంచి ఎంఆర్‌పీ ధరల కంటే అధికంగా వసూలు చేస్తారు. బీర్లపై అదనంగా రూ.20 నుంచి 40, ఫుల్, ఆఫ్ బాటిల్స్‌పై రూ.40 వరకు తీసుకున్నారు. మరో పక్క మటన్, చికెన్ విక్రయాలు కూడా జోరుగా సాగాయి.

## సొసైటీ ముందు మహిళా రైతు నిరసన..

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



పంట రుణం ఇవ్వడం లేదని ఓ మహిళా రైతు సొసైటీ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే బాన్సువాడ నియోజకవర్గం నసుల్లాబాద్ మండలం బొప్పల్లి తాండ గ్రామానికి చెందిన అంజు బాయి తనకు పంట రుణాలు ఇవ్వడం లేదని భైరాపూర్ సొసైటీ ముందు బయటాయించి నిరసనతెలిపింది. రుణమాఫీ అయిన అధికారులు పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేసింది. రుణం ఇవ్వకుంటే సొసైటీ ముందు ఆత్మహత్య చేసుకుంటానని వాపోయింది.

## పౌర హక్కుల దినోత్సవాన్ని వినియోగించుకోవాలి

### బిక్కనూరు మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బాలయ్య



**టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్**
బిక్కనూర్ మండలంలోని జంగంపల్లి గ్రామంలో గ్రామసభకులాల పేరు చెప్పి వివక్షకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఏఎస్ఐ జగదీష్ అన్నారు. సివిల్ రైట్స్ డే సందర్భంగా మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామస్తులు ఐక్యమత్యంతో కలిసిమెలిసి జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్ పెక్టర్ బాలయ్య, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రంజిత్, ఎక్స్ సర్పంచ్ రాజు, ఎక్స్ ఎన్ పి టి సి రామస్వామి, అంబేద్కర్ సంఘ సభ్యులు,అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పుల్లూరి శివలింగం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా ఇందిరమ్మ ఇంటింటి సర్వే

**టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్**



బిక్కనూర్ మండలం కాచాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే ముమ్మరంగా కొనసాగుతుంది. గ్రామ పంచాయతీ కార్యదర్శి మౌనిక ఇంటింటికి తిరుగుతూ ఇందిరమ్మ ఇళ్ల సర్వే వివరాలు సేకరిస్తున్నారు. ఆమె మాట్లాడుతూ గ్రామంలో 100% ఇందిరమ్మ ఇళ్లు సర్వే పూర్తి చేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె కోరారు. ఇప్పటివరకు గ్రామంలో 80% సర్వే పూర్తి చేసినట్లు చెప్పారు.

## సమాచార హక్కు చట్టం సూచిక బోర్డు ఏర్పాటు చేయాలి

**టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్**
సమాచార హక్కు చట్టం 2005 సూచిక బోర్డును ఏర్పాటు చేయాలని బిక్కనూర్ మండల కేంద్రంలోని విద్యుత్ (ఎన్‌పిడిసిఎల్ ) కార్యాలయంలో ఏఈ కి సమాచార హక్కు రక్షణ చట్టం జిల్లా ప్రతినిధి గంగల రవీందర్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2005 లో సమాచార హక్కు చట్టం అమలయితే నేటి వరకు సూచిక బోర్డు ఏర్పాటు చేయకపోవడం శోచనీయమన్నారు . ఆయన వెంట ప్రతినిధి కర్రోల రాజు ఉన్నారు. సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని చెప్పారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 01-01-2025


# ఎస్సీ హాస్టల్లలో జిల్లా కలెక్టర్ రాత్రి నిద్ర..

- విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించకుంటే చర్యలు తప్పవు?
- సుడిగాలి పర్యటనలతో అధికార యంత్రాంగాన్ని హడలెత్తిస్తున్న కలెక్టర్ హనుమంతరావు





సంస్థాన్ నారాయణపురం ఏసీ హాస్టల్లో రాత్రి నిద్ర చేస్తున్న యాదాద్రి జిల్లా కలెక్టర్ రమణారావు

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు జే జండగే బదిలీ అయిన అనంతరం పదవి బాధ్యతలు చేపట్టిన హనుమంతరావు జిల్లా వ్యాప్తంగా సుడిగాలి పర్యటన నిర్వహిస్తూ అధికారులకు హడలెత్తిస్తున్నారు. విధుల్లో అలసత్వం వహిస్తున్న ఉద్యోగస్తులను సుతిమెత్తగా హెచ్చరిస్తూనే, సస్పెండ్ లో ఉత్తర్వులు జారీ చేస్తున్నారు. ప్రభుత్వ ప్రజా పాలన భాగంగా అభివృద్ధి పనులను సమీక్షిస్తున్నారు. అంది శాఖల అధికారులను మభ్యకం చేస్తూ ఆదేశాలు జారీ చేస్తున్నారు. ప్రజావాణి కార్యక్రమాలలో స్వీకరిస్తున్న దరఖాస్తులను అధికారులు సత్వరమే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఈ క్రమంలో నారాయణపూర్ లోని ఎస్సీ హాస్టల్లో ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులతో భోజనం లో పాల్గొన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు ఆరోగ్య పరిరక్షణ కోసం పాటించాలని కోరారు. వారితో కల్సి రాత్రి నిద్ర చేశారు. కలెక్టర్ తో పాటు హాస్టల్ మ్యాట్రిన్ తో రోజువారీగా విద్యార్థులకు అందిస్తున్న భోజనం తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు వంటశాలలో శుభ్రంగా ఉండాలని హెచ్చరించారు. మెనూ ప్రకారం మ్యాట్రిన్ భోజన సదుపాయాలు కల్పిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. స్టాక్ రిజిస్ట్రేషన్ కలవడం గా స్టోర్ రూమ్ లో వస్తువులు ఉన్నాయా లేవా అన్న విషయంపై స్వయాన పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు లేని పోస్టులతో విద్యార్థులకు భోజనం ఇవ్వకూడదని రసం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. 100% ఫలితాలు లు సాధించేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులు విద్యార్థులతో కోరారు. తల్లిదండ్రుల ఆశయాలను సాధించాలంటే విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలను పొందాలని కోరారు. భువనగిరి మండలం రాయగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. మధ్యాహ్న భోజనం పథకంలో భాగంగా కలెక్టర్ విద్యార్థులు కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు మీరు ప్రకారం నాణ్యమైన వంటకాలు అందిస్తున్న ఏజెన్సీ సభ్యురాలు కవితకు శాలువా కప్పి అభినందించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రమాణాలతో కూడిన బోధిస్తున్నారా లేదా అన్న విషయంపై ఆరాధించారు. 100% మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందిస్తామని ప్రకటించారు. మంచి పౌష్టికాహారం తీసుకోవడం వల్ల విద్యార్థులలో జ్ఞాపకశక్తి పెరుగుతున్నదని విద్యార్థులకు వివరించారు.

# విజయాల కంటే.. వైఫల్యాలే ఎక్కువ

- 2024లో అన్నింటా ప్రభుత్వం వైఫల్యం సిఎంకు ఢిల్లీ పర్యటనల ధ్యాసే
- తప్ప.. గురుకులాల మీద పట్టింపు లేదు ఏడాదిలోనే కాంగ్రెస్ కాలకేయ
- అవతారం మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఏ హరీశ్‌రావు విమర్శ

మన ప్ర భుత్వ పరంగా 2024లో ఎందు లో చూసినా విజయాల కన్నా.. వై ఫల్యాలే ఎక్కువగా ఉన్నాయని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్రంలో గత సంవత్సరం కాంగ్రెస్ పాలనపై మంగళవారం హరీశ్‌రావు పత్రికా ప్రకట న విడుదల చేశారు. ఎన్నికల స మయంలో ప్రజలకు కోటి ఆశలు చూపిన కాంగ్రెస్.. రాయి కాదు, కనీసం కూట్లో రాయి కూడా తీయలేదని ఎద్దేవా చేశారు. అభయ హస్తం ప్రజలను భయపెట్టే, బాధపెట్టే హస్తంగా మారిందని వ్యాఖ్యానించారు. వంద రోజు ల్లో అమలు చేస్తామన్న గ్యారంటీలు 390 రోజులు గడిచినా మొదలు కాలేదని పేర్కొన్నారు. గ్యారంటీలు అమలు చేయమం టే గారడీ విన్యాసం చేస్తున్నార ని విమర్శించారు. ఏడాది పాల న తర్వాత అనేక సర్వే ఏజెన్సీ లు ప్రజల మూడ్ తెలుసుకునే ప్రయత్నాలు చేశాయని, ఏ స ర్వేలో రేవంత్‌కు పాస్ మార్కులు కూడా రాలేదని అన్నారు. ఎవరిని అడిగినా రేవంత్‌ను తిడుతున్నారనే సమాధానం వస్తోందని చెప్పారు. డిక్లరేషన్లు అమలు చేసే బదులు డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రశ్నిస్తే పగబడుతున్నారు ..పాలసీ ఏదీ అంటే పోలీసులను పంపుతున్నారని, కిట్ల స్థానం లో కాంగ్రెస్ మార్కు తిట్లు వచ్చాయని పేర్కొన్నారు. ఎన్నికలపుడు బోనస్ మాటలు.. ఇప్పుడేమో బోగస్ మాటలు అని, ఎన్నికలప్పుడు అన్ని పంటలకు బోనస్ అన్నారు..ఇప్పుడు ఒక పంటకు మాత్రమే అంటున్నారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన చెక్కులు కూడా బౌన్స్ అవుతున్నాయని, రుణ మాఫీ చివర విడత చెక్కు అని హంగామా చేశారు ..ఇంకా డబ్బులు రైతుల అకౌంట్లలోనే జమ కాలేదని చెప్పారు. వరంగల్‌లో మహిళా సంఘాలకు ఇచ్చిన చెక్కుల డబ్బులు కూడా వారికి చేరలేదని, విద్యార్థులకు డైట్ చార్జీల పెంపు కూడా అమలు కాలేదని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ నేతలు చెప్పిందే పోలీసులు అమలు చేస్తున్నారు

బిఆర్ఎస్ నాయకులపై క్షణాల్లో కేసులు పెడుతున్న పోలీసులు.. కాంగ్రెస్ నేతలపై ఫిర్యాదు చేస్తే పట్టించుకోవడం లేదని హరీష్‌రావు మండిపడ్డారు. కాంగ్రెస్ నేతలు చెప్పిందే పోలీసులు అమలు చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులకు కమీషన్ల మీద ధ్యాసే తప్ప కమిట్‌మెంట్ లేదని పేర్కొన్నారు. కెసిఆర్ గొప్పగా నెలకొల్పిన గురుకులాలను గాలికి వొదిలేశారని, విద్యార్థులు పిట్టల్లా రాలిపోతున్నా ప్రభుత్వానికి పట్టింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సిఎంకు ఢిల్లీ పర్యటనల ధ్యాసే తప్ప.. గల్లీల్లో ఉన్న గురుకులాల మీద పట్టింపు లేదని ఉద్యోగులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు ఉత్తవే అయ్యాయని విమర్శించారు. 2 లక్షల ఉద్యోగాలు అని 20 వేల ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను వక్ర మార్గం పట్టిస్తున్నారని, అయితే లాఠీ లేకపోతే లూటీ అన్నట్టు ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వ తీరు అని వ్యాఖ్యానించారు. అప్పులపై అబద్దాలే ..హామీల అమలుపై అబద్దాలే.. అసెంబ్లీలో కూడా అడ్డు అదుపు లేకుండా అబద్దాలు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రేవంత్ బ్రదర్స్ రాజ్యాంగేతర పనులు శ్రుతి మించుతున్నాయి

అంబేద్కర్ రాజ్యాంగం పోయి అనుముల రాజ్యాంగం వచ్చిందని హరీష్‌రావు పేర్కొన్నారు. రేవంత్ బ్రదర్స్ రాజ్యాంగేతర పనులు శ్రుతి మించుతున్నాయని ఆరోపించారు. హైడ్రా పేరిట సామాన్యులకు నిద్ర లేకుండా చేశారని, హైదరాబాద్ ఇమేజీని డామేజ్ చేశారని చెప్పారు. రైతుబంధును విజయవంతంగా ఎగ్గొట్టిన రేవంత్ రైతు భరోసాలో కోతలు పెట్టేందుకు రాత్రి పగలు కష్టపడుతున్నారని విమర్శించారు. ప్రజల బ్రతుకులు మార్చుతామని నమ్మించి గద్దెనెక్కి తెలంగాణ తల్లిని మార్చారని ఎద్దేవా చేశారు. పోలీస్ లోగో మాత్రం మారింది%ౌ%టిఎస్ నుండి టిజిగా మారిందని, ఇప్పుడు రాష్ట్ర లోగో కూడా మార్చుతామని అంటున్నారని, అయితే, ప్రజల బ్రతుకులు మాత్రం మారలేదని అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం మారితే రేవంత్ తప్పులు ఒప్పులు అయితాయా..? అని ప్రశ్నించారు. చివరకు ఫిరాయింపులపై కూడా రేవంత్ తన మాటను ఫిరాయించేశారని, అవకాశ వాదానికి రేవంత్ మరో పేరుగా మారారని విమర్శించారు.

## కాంగ్రెస్, బిజెపిల స్నేహం ఏడాదిలో మరింత బలపడింది

కాంగ్రెస్, బిజెపిల స్నేహం ఏడాదిలో మరింత బలపడిందని హరీష్‌రావు ఆరోపించారు. కాళేశ్వరం చిన్న రిపేరును కూడా సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయలేరని అన్నారు. లగచర్లలో సిఎం భూ దందా బయటపడిందని, అమాయకులను అన్యాయంగా అరెస్టు చేశారని మండిపడ్డారు. అది మెట్రో అయినా ఫార్మా ప్రాజెక్టు అయినా ప్రభుత్వానికి ఏ విజన్ లేదని విమర్శించారు. అప్పులు అగాధంగా పెరిగాయి అభివృద్ధి అదో పాతాళానికి వెళ్ళిందని పేర్కొన్నారు. ఏడాదిలోనే కాంగ్రెస్ కాలకేయ అవతారం, రేవంత్ రావణాసుర రూపం బయట పడ్డాయని ఘాటు విమర్శలు చేశారు. ప్రజలు ఏం కోల్పోయామో గ్రహిస్తున్నారని పేర్కొన్నారు. బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మెడలు వంచడం వల్లే ప్రజలకు మేలు జరుగుతోందని తెలిపారు. ఈ ప్రభుత్వానికి ఇంకా నాలుగేళ్ళ సమయం ఉందని, ఆరు గ్యారంటీలతోపాటు, మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన 420 అంశాలను అమలు చేయాలని హితవు పలికారు. రాజకీయ కక్షలు మానండి..- రాష్ట్రం అభివృద్ధి కక్ష్యలో పరిభ్రమించేట్టుగా పాలన సాగించాలని హరీష్‌రావు సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, దేశ విదేశాల్లో స్థిరపడ్డ తెలంగాణ బిడ్డలకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు ఇక కొత్త హంగులు

(మొదటి పేజీ తరువాయి)..



పార్లమెంటు సభ్యులు రామసహా యం రఘురామరెడ్డితో కలిసి హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లా కలెక్టర్లు, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్లతో మంత్రి సమావేశమయ్యారు. సమావేశం లో రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, స్టాం ప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజి జ్యోతి బుద్ధప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. రిజిస్ట్రేషన్ కోసం వచ్చే ప్రజలను గంటల తరబడి వెయిట్ చేసే పరిస్థితి లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో చాలా వరకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు సొంత భవనాలు లేవని, అలాంటి వాటికి త్వరలోనే సొంత భవనాలు నిరిస్తామన్నారు. వాటి కోసం భూములు గుర్తించాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. ప్రజలకు మరింత సమర్థవంతంగా పారదర్శకంగా ప్రభుత్వ సేవలను అందించడానికి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను పునర్వ్యవస్థీకరించడం (రీఆర్గనైజేషన్)తో పాటు కార్పోరేట్ స్థాయిలో ఆధునిక సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను సిఎస్ఆర్ నిధులతో నిర్మించబోతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా వారికి మెరుగైన వసతులు కల్పించడమే ధ్యేయంగా ఈ రెండు అంశాలను ప్రధానంగా దృష్టిలో పెట్టుకుని సబ్- రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ, కొత్త బిల్డింగ్ ల నిర్మాణం ఉండాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ కోసం వచ్చేవారు గంటల తరబడి చెట్ల కింద వేచి చూసే పరిస్థితి లేకుండా రాష్ట్రవ్యాప్తంగా అత్యాధునిక వసతులతో శాశ్వతంగా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను నిర్మిస్తున్నామని ఇందుకు అవసరమైన భూములను గుర్తించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉండగా వాటిలో 37 మాత్రమే సొంత భవనంలో ఉన్నాయని మిగిలినవన్నీ అద్దె భవనాలలోనే కొనసాగుతున్నాయని ఈ పరిస్థితిని మార్చడానికి అన్ని సబ్- రిజిస్ట్రార్ కార్యాలయాలను కార్పొరేట్ స్థాయిలో ఆధునిక సౌకర్యాలతో దశలవారీగా నిర్మిస్తామన్నారు. మొదటి దశలో సంగారెడ్డి జిల్లాలో సంగారెడ్డి, పటాన్ చెరువు, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలో మేడ్చల్, కుత్బుల్లాపూర్, ఉప్పల్ లో, రంగారెడ్డి జిల్లాకు సంబంధించి కందుకూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఫోర్త్ సిటీలో, గండిపేట, శేరిలింగంపల్లి, రంగారెడ్డి డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ కార్యాలయం, మూడు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ (తాలిమ్) కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం నిర్మిస్తున్నామని ఈ నెలలోనే దీనికి శంకుస్థాపన జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం ఒక మోడల్ గా ఉంటుందన్నారు. హైదరాబాద్ జిల్లాకు సంబంధించి బంజారాహిల్స్, ఎస్ఆర్ నగర్, గోల్కొండ మూడు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను షేక్ పేట్ ప్రాంతంలో ఒకేచోట నిర్మించాలని నిర్ణయించామని తెలిపారు. మొదటి దశలో నిర్మించే సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలు కనీసం మూడు ఎకరాల్లో ఉంటుందని పది నుండి పదిహేను వేల స్క్వేర్ ఫీట్లలో భవన నిర్మాణం ఉంటుందని వెయిటింగ్ హాలు, తాగునీటి సదుపాయం, విశాలమైన పార్కింగ్ వంటి వసతులు ప్రధానంగా ఉండేలా డిజైన్ రూపొందించాలని అధికారులకు సూచించారు. సబ్- రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ : ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో సబ్- రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ చేపట్టాలని అధికారులకు సూచించారు. డిమాండ్ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో కొత్త సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు సమర్థవంతమైన సేవలు లభిస్తాయన్నారు. ఇంటి గ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల వల్ల పనితీరు మెరుగుపడడమే కాకుండా పర్యవేక్షణ సులభమవుతుందన్నారు. అవినీతిని కూడా తగ్గించవచ్చని, కార్యాలయాల మధ్య పనిభారం సమానంగా ఉండడంతో పాటు దస్త్రాల ప్రాసెసింగ్ వేగవంతం అవుతుందన్నారు. సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవినీతిని నిర్మూలించేందుకు వీలుగా సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా వాడుకోవాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. ఇందుకు సంబంధించిన కార్యాచరణను తక్షణమే రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

## జనవరి 4న మంత్రివర్గం భేటీ

(మొదటి పేజీ తరువాయి)..

స్టీల్ సరఫరా చేయాలన్న ప్రతిపాదనపై క్యాబినెట్‌లో చర్చించనున్నట్టు సమాచారం. విద్యుత్ కమిషన్, బీసీ డెడికేటెడ్ కమిషన్, ఎస్సీ వర్గీకరణ కమిషన్ నివేదికలపై చర్చించే అవకాశం ఉంది. యాదగిరిగుట్ట దేవాలయానికి తితిదే తరహాలో ప్రత్యేక బోర్డు ఏర్పాటుపై మంత్రిమండలి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. యాదగిరిగుట్ట ఆలయానికి పాలక మండలి ఏర్పాటు, నూతన టూరిజం పాలసీపై కేబినెట్ ఆమోదముద్ర వేసే అవకాశం ఉంది. సంక్షేమ, అభివద్ధి పథకాల నిధుల సమీకరణపై చర్చించనున్నట్టు సమాచారం.

## కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దు

(మొదటి పేజీ తరువాయి)..

సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధమని వాదించారు. 3 నెలల జాప్యానికే సుప్రీం కోర్టు అంగీకరించలేదనీ, ఇక్కడ 14 నెలలు జాప్యమైందని తెలిపారు. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 3(1)(ఎ) కింద కేసు నమోదు చేయడానికి దుర్వినియోగం ఎక్కడ జరిగిందని ప్రశ్నించారు. ఫార్ములా ఈ నిర్వహణకు నిధులు ఎవరికి చెల్లించారో ప్రభుత్వం దగ్గర వివరాలున్నాయనీ, అయినప్పటికీ ఆ సంస్థను నిందితులుగా చేర్చకుండా అన్యాయంగా పిటిషనర్‌పై లేనిపోని అభియోగాలతో ఎఫ్ఐఆర్ పెట్టారని వాదించారు. నిధులను పిటిషనర్ సొంతానికి వినియోగించుకోలేదని చెప్పారు. నిధులు పొందిన సంస్థను వదిలేసి ఆనాడు మంత్రిగా నిర్ణయాలు తీసుకున్న పిటిషనర్‌పై కేసు నమోదు చేయడం దారుణమన్నారు. స్పాన్సరర్ వెళ్లిపోవడంతో ఒప్పందంలో పార్టీగా ఉన్న ప్రభుత్వం దాన్ని కొనసాగించాలని నిర్ణయం తీసుకోవడం అవినీతి కిందకు ఎలా వస్తుందని ప్రశ్నించారు. పీసీ యాక్ట్ సెక్షన్ 13(2)పెట్టడానికి నేరపూరిత ప్రవర్తన ఎక్కడ ఉందని అడిగారు. ఐపీసీ 409 కింద ఆధారాలు లేవన్నారు. ఫార్ములా సెషన్ 9ను 35 వేల మంది వీక్షించారనీ, రూ.700 కోట్ల లాభం వచ్చిందని, ఫార్ములా ఈ రేస్ దేశంలో హైదరాబాద్‌లోనే మొదటిసారి జరిగిందని తెలిపారు. నిర్ణయం తీసుకున్నది ప్రభుత్వమనీ, అధికార యంత్రాంగం అన్నీ చూస్తే మంత్రిగా ఆమోదం తెలిపారని వాదించారు. ఒకవేళ ప్రభుత్వ నిర్ణయం తప్పయితే ఎన్నికల్లో ప్రజలే నిర్ణయం తీసుకుంటారన్నారు. కుట్ర పన్నారంటే ఇక్కడ నిర్వాహకులను నిందితులుగా చేర్చలేదన్నారు. ప్రమోటర్ నిందితుడిగా లేకుండా ఐపీసీ 120బి కింద కుట్ర ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఇది కేవలం సివిల్ వివాదమనీ, ప్రభుత్వ విధాన నిర్ణయంలో భాగమని తెలిపారు. ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాల్సిన కేసు అనీ, అయితే కౌంటరు దాఖలు చేశాక సమగ్ర విచారణ చేపట్టి నిర్ణయం తీసుకోవాలని, అంతవరకు ఎఫ్ఐఆర్‌పై తదుపరి ప్రొసీడింగ్స్‌ను నిలిపివేయాలని కోరారు. ఎఫ్ఐఆర్‌ను నిలిపివేస్తే అరెస్ట్ అన్న ప్రశ్న ఉండదనీ, అందువల్ల విచారణను నిలిపివేయాలని దవే విన్నవించారు.

# బడ్జెట్‌పై కసరత్తు..

**హైదరాబాద్:** వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2025-26) సంబంధించిన బడ్జెట్ ప్రతిపాదనలను జనవరి 4వ తేదీలోపు ఆన్‌లైన్‌లో ఆప్‌లోడ్ చేయాల్సిందిగా ఆర్థికశా ఖమంగళవారం ఆదేశాలు జా రీ చేసింది. ఈ మేరకు అన్ని శా ఖలకు ఆర్థికశాఖ ప్రత్యేక ప్ర ధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వు లు జారీ చేసారు. ఆర్థిక సంవత్సరం 2024-25 బడ్జెట్ ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకుంటూనే, 2025-26 ఆర్థిక సంవత్సరానికి అవసరమైన రివైజ్డ్ బడ్జెట్ అంచనాలను రూపొందించుకోవాలని ఆర్థికశాఖ సూచించింది. ప్రభుత్వ ప్రాధాన్యతలు, అమలు చేస్తోన్న ప్రస్తుత సంక్షేమ, పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన నిధులతో పాటు సామాజి క, ఆర్థిక అంశాలను పరిగణనలోకి తీసుకుంటూ ప్రతిపాదనలు తయారు చే యాలని సర్క్యులర్‌లో పే ర్కొన్నారు. అలాగే వచ్చే ఆ ర్థిక సంవత్సరంలో అమ లు చేయనున్న వాటికి సం బంధించిన అంచనాలను చేర్చి ప్రతిపాదనలు తయారు చేయాలని పేర్కొన్నారు. రెగ్యులర్ ఉద్యోగులకు సంబంధించిన జీతభత్యాలు, అలవెన్స్‌లు, కాంట్రాక్టు, అవుట్ సో ర్సింగ్ ఉద్యోగులకు సంబంధించి అవసరమైన ని ధుల అంచనాలను కూడా సమర్పించాల్సిఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుత ఉద్యోగులే కాకుండా కొత్తగా నియామకం అయ్యే ఉద్యోగ నియామకాలను దృష్టిలో పెట్టుకొని వాటి అంచనాలను కూడా బడ్జెట్‌లో ప్రతిపాదనల రిమార్క్ కాలమ్‌లో పేర్కొనాల్సి ఉంటుందని సూచించింది. వచ్చే ఆర్థిక సం వత్సరంలో కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లను, రా ష్ట్రం చెల్లించిన పన్నుల నుంచి వచ్చే వాటాలను అంచనా వేసి ఈ ప్రతిపాదనలను తయారు చేయా ల్సి ఉంటుందని ఆర్థికశాఖ పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే ఆదాయ రాబడితో పాటు ప్రభుత్వ నిర్వాహణ వ్యయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొంది. బడ్జెట్ అంచనాలు రూపొందించడంలో సమర్థవంతమైన పరిపాలన, మౌలిక సదుపాయాల మెరుగు, ఉపాధి అవకాశాల పెంపుదలతో పాటు రాష్ట్రం ఆర్థికంగా ఎదుగుదల, సమాజంలో ఆర్థిక అసమానలతలను రూపుమాపడం, రాష్ట్ర ఆర్థిక నిలువలను, ఆర్థిక స్థిరత్వాన్ని కొనసాగించడం ప్రధాన లక్షంతో పాటు సమర్థవంతమైన పరిపాలన అందించే ఉద్దేశ్యంగా రివైజ్డ్ బడ్జెట్ ప్రతిపాదనలను రూపొందించాలని పేర్కొన్నారు. ఎట్టి పరిస్థితులలో జనవరి 4 వ తేది గడువు లోగా ప్రతిపాదనలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని ఆర్థికశాఖ ఆదేశించింది.

